keratam.in
www.digital.keratam.in
కెరటం
మంగళవారం, 10 జనవరి 2023 పేజీలు 08




# ప్రభుత్వానికి గిరిజనుల ఆకలి బాధలు పట్టవా..?

- ఉధృతంగా సాగుతున్న సమ్మె
- ఏటీడబ్ల్యూవో ఆఫీస్ ల దిగ్బంధించిన కార్మికులు
- గిరిజన ఎమ్మెల్యేలకు ఏమాత్రం పట్టదా..?
- హాస్టల్ వర్కర్ల యూనియన్ జిల్లా కార్యదర్శి హీరాలాల్




**భద్రాచలం, జనవరి09(కెరటం ప్రతినిధి)**

గిరిజన ఆశ్రమ పాఠశాలలు హాస్టల్ డైలీ వేస్, ఔట్సోర్సింగ్ కార్మికుల సమ్మె ముద్రతంగా కొనసాగుతుంది. ఆదివారం ఎమ్మెల్యేల కార్యాలయాలను ఖాళీ కంచాలతో ముట్టడించిన హాస్టల్ వర్కర్లు సోమవారం ఏటిడబ్ల్యుఓ కార్యాలయాలను, తాసిల్దార్ కార్యాలయాలను ముట్టడించి ధర్నాలు నిర్వహించారు. అధికారులు ఎవరూ లోపలికి వెళ్ళకుండా నినాదాలు చేశారు. గిరిజన కార్మికుల ఆకలి బాధలు మీకు పట్టవా అని ప్రశ్నించారు. తమకు బకాయి జీతాలు వెంటనే చెల్లించాలని, సంక్రాంతి పండుగ రోజు పస్తులు ఉండే దుస్థితి కల్పించవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం వెంటనే బకాయి వేతనాలు చెల్లించేవిధంగా అధికారులు వత్తిడి చేయాలని కోరారు. గిరిజన కార్మికులకు రెండు సంవత్సరాలుగా వేతనాలు లేక పస్తులు ఉంటుంటే గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌కు జిల్లాలోని గిరిజన ఎమ్మెల్యేలకు ఏమాత్రం పట్టదా అని హాస్టల్ వర్కర్ల యూనియన్ జిల్లా కార్యదర్శి హీరాలాల్, ఆదివాసి గిరిజన సంఘం పట్టణ కార్యదర్శి కుంజా శ్రీను ప్రశ్నించారు. గిరిజన కార్మికుల ఆకలి బాధలు పట్టించుకోని మంత్రికి ఎమ్మెల్యేలకు ఆ పదవులు అవసరమా అని ప్రశ్నించారు. వారికి ఏమాత్రం సిద్ధ శుద్ధి ఉన్న కార్మికుల బకాయి వేతనాలు చెల్లించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తేవాలని లేదంటే తమ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలు హాస్టల్స్ లో పనిచేస్తున్న డైలీ వేజ్ మరియు ఔట్సోర్సింగ్ కార్మికులు పెండింగ్ వేతనాలు చెల్లించాలని జనవరి మూడో తేదీ నుంచి ఔట్సోర్సింగ్ కార్మికులు నిరవధిక సమ్మె చేస్తున్న విషయం తెలిసింది. సమ్మె పట్ల ప్రభుత్వం స్పందించకపోవడంతో ఐటిడిఏ కార్యాలయం ముందు ఖాళీ కంచాలతో నాలుగు గంటల పాటు ధర్నా నిర్వహించారు. సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి.మధు మాట్లాడారు.

గిరిజన కార్మికుల సమస్యల పరిష్కారం చేయడంలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ బాధ్యత రాహిత్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం గిరిజన సంక్షేమం గురించి గొప్పలు చెప్పుకుంటుంది తప్ప ఆచరణలో గిరిజన కార్మికులకు వేతనాలు కూడా ఇవ్వకుండా వెట్టి చాకిరి చేయిస్తుందని విమర్శించారు. రెండు సంవత్సరాలుగా జీతాలు చెల్లించకుండా ఎలా బతుకు తారు అని ఈ ప్రభుత్వానికి సోయి లేదా అని సిఐటియు ప్రశ్నించింది. వందల కోట్లకి అధిపతులుగా ఉన్న మంత్రు లు, ఎమ్మెల్యేలకు ఒకటవ తేదీన జీతాలు వస్తున్నాయని, గిరిజన కార్మికులు రెండు సంవత్సరాలు పనిచేసిన చేసిన కాలానికి జీతం ఇవ్వట్లేదని ఇంతటి దుర్మార్గం ఎక్కడ ఉండ దని అన్నారు. గిరిజన కార్మికుల ఆకలి బాధలపై జిల్లాలోని గిరిజన ఎమ్మెల్యేలు స్పందించాలని, కార్మికులకు మద్దతుగా జీతాలు చెల్లించాలని, ప్రభుత్వానికి గిరిజన ఎమ్మెల్యేలు లేఖలు రాయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వేతనాలు చెల్లించాలని లేదంటే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్మికులకు కార్మికులం దరికీ ప్రతి నెల మొదటి వారంలో జీతాలు చెల్లించాలని, కార్మికుల జీతాలకు అవసరమైన బడ్జెట్ను ప్రభుత్వం కేటాయించాలని డిమాండ్ చేశారు. బడ్జెట్ కేటాయింపులు సక్రమంగా లేని కారణంగానే వేతనాల చెల్లింపు సకాలంలో జరగటం లేదని, అందుకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని తెలిపారు. కార్మికులకు 10 లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. మరణించిన కార్మికుల వారసులకు డైలీ వేజ్ వర్కర్ పోస్టు ఇవ్వాలని, ఎవరైనా కార్మికుడు చనిపోతే 30 వేల రూపాయలు అంత్యక్రియలకు ఆర్థిక సహాయాన్ని అందించాలని డిమాండ్ చేశారు. కార్మికుల ఎకౌంట్లో జీతాలు పడేంత వరకు సమ్మె కొనసాగుతుందని అన్నారు. కార్మికులు ధర్నాలు పోరాటాలు నిర్వహిస్తుంటే కాగితాల మీద బడ్జెట్ మంజూరైనట్టు చూపించి కమిషనర్ కార్యాలయ అధికారులు మోసం చేస్తున్నారని, ఇటువంటి మోసాలకు లొంగిపోయేది లేదని, ఎకౌంట్లో జీతాలు పడ్డప్పుడే కార్మికులు డ్యూటీకి హాజరవుతారని సిఐటియు పేర్కొన్నది. గిరిజన కార్మికుల ఆకలి బాధలను ప్రభుత్వం చులకనగా చూస్తుందని విమర్శించారు. గిరిజన కార్మికులు చేస్తున్న పోరాటానికి గిరిజన సంఘాలు, ఉపాధ్యాయ, విద్యార్థి సంఘాలు, రాజకీయ పక్షాలు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఖాళీ కంశాలతో ఐటిడిఏ కార్యాలయంలో నాలుగు గంటలపాటు కార్మికులు బైఠాయించి ధర్నా నిర్వహించారు. అధికారులు వచ్చి నచ్చజెప్పే ప్రయత్నం చేసినప్పటికీ ధర్నా విరమించలేదు. సమ్మె యధాతథంగా కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన ఆశ్రమ పాఠశాలలు హాస్టల్ డైలీ వేజ్, ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు, ఎస్ఎఫ్ఐ నాయకులు భూపేందర్ మద్దతు తెలి పారు. ఈ కార్యక్రమంలో నాగమణి, లక్ష్మి, సుభద్ర, భద్రమ్మ, రాములు, శ్రీను, జోడె లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




విద్యార్థులు చదువులో ఉన్నత లక్ష్యంతో

## ముందుకు సాగాలి

- తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఎన్నో సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం
- సత్తుపల్లి ఎంఈఓ, టీజీవో జిల్లా అధ్యక్షులు, లయన్ వెంకట పుల్లయ్య సేవా కార్యక్రమాలు అద్భుతం
- ప్రముఖ మోటివేషనల్ స్పీకర్, వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ 1 లయన్ సీ.హెచ్.వి.శివ ప్రసాద్
- సంగం శంభయ్య తిరుపతమ్మ జ్ఞాపకార్థం కళాశాల, పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు




3

ప్రజా సంపద

## లూటీ

- రైతుల పేరు చెప్పి అక్రమంగా రవాణా చేస్తున్న వారిని కట్టినంగా శిక్షించాలి
- కొండా చరణ్ పై చర్ల ఎంఆర్వో చేసిన తప్పుడు ఫిర్యాదుని ఖండించండి
- సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా పార్టీ భద్రాద్రి జిల్లా కార్యదర్శి కెచ్చెల రంగారెడ్డి

4



# సమస్యను కచ్చితంగా పరిష్కరిస్తా

**దీక్షను విరమించండి**

## గోదావరి వరద ముప్పు బాధితులకు హామీ ఇచ్చిన కలెక్టర్

- కలెక్టర్ హామితో దీక్షలను విరమిస్తున్నాం
- సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు

**భద్రాద్రి కొత్తగూడెం, జనవరి09(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ వద్ద, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, ఆధ్వర్యంలో నిరసన దీక్ష 149వ, రోజుకు చేరింది, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, భద్రాచలం డివిజన్ కమిటీ నాయకులు కుంజా కృష్ణ అధ్యక్షతన, 149వ రోజుకు గోదావరి వరద బాధితుల దీక్షలు చేరాయి. ఈ దీక్షలను, ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు మాట్లాడుతూ వరద బాధితులకు, పేదలందరికీ ఇంటి స్థలాలు ఇచ్చి, డబుల్ బెడ్ రూమ్, ఇండ్లు నిర్మించి, ఇవ్వాలని, డిమాండ్‌తో గత 149 రోజులుగా దీక్ష, ఆందోళన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ వద్ద ధర్నా చౌక్‌లో నిరసన దీక్ష చేపట్టడం జరిగింది. కలెక్టరేట్‌కి వరద బాధితుల సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, గోదావరి వరద బాధితుల సమస్యని కచ్చితంగా పరిష్కరిస్తానని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ హామీ, ఇచ్చారని, ఈ సందర్భంగా దీక్షను విరమిస్తున్నామని మధు స్పష్టం చేశారు. ధర్నా చౌక్ నిరసన శిబిరం వద్ద వరద ముంపు బాధితులకు, ముఖ్యమంత్రి కేసీఆర్ వరదల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, అలాగే పేదలందరికీ ఇంటి స్థలాలతో పాటు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, నిర్మించి, ఇస్తామన్న, హామీని, నిలబెట్టుకోవాలని వారు డిమాండ్ చేశారు.సర్వం కోల్పోయిన వరద బాధితులకు, నిరుపేదలకు గత ఐదు నెలలుగా ఇంటి స్థలాలు కేటాయించాలని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, నిర్మించాలని ఆందోళన చేస్తున్నప్పటికీ, కెసిఆర్ ప్రభుత్వం వైఖరి వల్లనే ఈ దీక్షలు అన్నారు. వరద బాధితులు, పేదలందరూ, సారపాక క్రాస్ రోడ్డు సమీపంలో 437/1 సర్వేనెంబర్, ప్రభుత్వ భూమిలో, గుడిసెలు నిర్మించుకుని, ఉంటున్న క్రమంలో ఫారెస్ట్ అధికారులు, ఆ భూమి తమదని,ఫారెస్ట్ అధికారులు దౌర్జన్యంగా గుడిసెలు పీకి వేయడంతో,వరద బాధితులు, ఆదివాసి,పేదలు హైకోర్టును ఆశ్రయించడం జరిగిందని, పేర్కొన్నారు. వీరి సమస్య పట్ల హైకోర్టు స్పందించి, వీరందరికీ, ఇంటి స్థలాలు, కేటాయించి, పట్టాలివ్వాలని, తీర్పునిచ్చిందని, పేర్కొన్నారు. హైకోర్టు తీర్పునను సరించి ఇప్పటికైనా బాధితులందరికీ ఇంటి స్థలాలు ఇచ్చి, పట్టాలు ఇవ్వాలని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి, ఇవ్వాలని డిమాండ్ చేశారు. తర్వాత భవిష్యత్తులో కాకపోతే ఉద్యమం మరో రూపంలో తీవ్రతరం చేస్తామని ఈ సందర్భంగా మధు స్పష్టం చేశారు. ఈ పోరాటానికి ఐక్యంగా ఉద్యమించిన వారందరికి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ విప్లవ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు, తుపాకుల నాగేశ్వరరావు, కందగట్ల సురేందర్, నాయకులు బండ్ల వెంకటేశ్వర్లు, భూక్య కిషన్,వెంకన్న, రామకృష్ణ,ఆర్ లక్ష్మి,జీవత్, మమత,జ్యోతి, నరసింహారావు,సంజీవ్ రావు తదితరులు పాల్గొన్నారు.







## అక్రమ పద్ధతిలో చేపట్టిన నియామకాలపై విచారణ జరిపించాలి

- 42 ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చి 52 మందిని ఎలా నియమిస్తారు
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

**భద్రాచలం, జనవరి09(కెరటం ప్రతినిధి)**

ఇటీవల ప్రకటించిన గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో అక్రమ పద్ధతిలో చేపట్టిన నియామకాలపై విచారణ జరిపించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని ప్రైవేట్ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తేది:21-09-2022 న భద్రాచలం, సుదిమాళ్ళ, కిన్నెరసాని, దమ్మపేట, గుండాల, ఎస్ఓఈ ఖమ్మంలో తాత్కాలిక ప్రాతిపదికన 42 జూనియర్ లెక్చరర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని నోటిఫికేషన్ ఇచ్చి నిబంధనలకు విరుద్ధంగా అక్రమ పద్ధతిలో 52 మందిని నియామకం చేపట్టారని, దీనిపై ఉన్నతాధికారులు స్పందించి విచారణ జరిపించాలని, అదేవిధంగా గతంలో చేసి మానేసిన ఆరుగురిని మరల ఇప్పుడు నియామకాలు చేశారని ఆరోపించారు. సుమారు రెండు సంవత్సరాలుగా ఇంచార్జ్ ఆర్‌సీఓ ఉన్నాడని తక్షణమే రెగ్యులర్ ఆర్‌సీవో నియామకం చేపట్టాలని కోరారు. ఖాళీలు చూపించని ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా నియామకం చేపట్టడం వాళ్ళ చాలా మంది అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోలేకపోయారని సదరు నియామకాలలో లక్షల రూపాయలు చేతులు మారాయనే ఆరోపణలు ఉన్నాయి కావున విచారణ కమిటీ వేసి అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం అసెంబ్లీ ఇంచార్జ్ తడికాల శివకుమార్,అసెంబ్లీ అధ్యక్షుడు సోడెం.వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.



## హాస్టల్ డైలీవేజ్, ఔట్ సోర్సింగ్ వర్కర్స్ జీతాలు వెంటనే చెల్లించాలి

**సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్**

**ఖమ్మం, జనవరి09(కెరటం ప్రతినిధి)**

ప్రభుత్వ హాస్టల్‌లలో, ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న డైలీ వేజ్, ఔట్ సోర్సింగ్ వర్కర్స్‌కి గత 39 నెలలుగా ప్రభుత్వం జీతాలు ఇవ్వడం లేదు. దీనితో ఈ కుటుంబాలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నాయని పేర్కొన్నారు. కుటుంబంలో నిత్యావసరాలు కూడా గడవక ఆత్మహత్య లకు పాల్పడాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. తక్షణమే ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న జీతాలు విడుదల చేయాలని, గత అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న వీరిని వెంటనే రెగ్యులర్ చేయాలని, అప్పటి వరకు ప్రతి నెల 5లోపు కనీసం రూ.10,000 అకౌంట్‌లో వేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల అందరినీ ఐక్య పరిచి ఉద్యమాలు నిర్వహించనున్నట్లు హెచ్చరించారు. అప్పటి వరకు జరుగుతున్న నిరవధిక సమ్మె లో అందరూ ఐక్యంగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం స్పందించకపోతే ఈ ఉద్యమాన్ని రాష్ట్ర వ్యాప్త ఉద్యమం గా మార్చ నున్నట్లు, మొత్తం సంఘాలన్నీ మద్దతుగా నిలపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు 3 టౌన్ కన్వీనర్ ఎర్ర మల్లికార్జున్, హాస్టల్ వర్కర్స్ రాధమ్మ, సోమయ్య, శాంతమ్మ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.






# విద్యార్థులు చదువులో ఉన్నత లక్ష్యంతో

# ముందుకు సాగాలి

## ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం, నిరంతర కృషి తప్పకుండా అవసరం

- తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఎన్నో సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం
- సత్తుపల్లి ఎంవీఐ, టీజీవో జిల్లా అధ్యక్షులు, లయన్ వెంకట పుల్లయ్య సేవా కార్యక్రమాలు అద్భుతం
- ప్రముఖ మోటివేషనల్ స్పీకర్, వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ 1 లయన్ సీ.హెచ్.వి.శివ ప్రసాద్
- సంగం శంభయ్య తిరుపతమ్మ జ్ఞాపకార్థం కల్లూరులోని ప్రభుత్వ కళాశాల, పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు




**కల్లూరు, జనవరి09(కెరటం ప్రతినిధి)**

విద్యార్థులు చదువులో ఉన్నత లక్ష్యంతో ముందకు సాగాలని, అందుకు ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం, నిరంతర కృషి తప్పకుండా అవసరమని, సత్తుపల్లి ఎంవీఐ, టీజీవో జిల్లా అధ్యక్షులు, లయన్ వెంకట పుల్లయ్య సేవా కార్యక్రమాలు ఎంతో అద్భుతమని, తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఎన్నో సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ప్రముఖ మోటివేషనల్ స్పీకర్, వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ 1 లయన్ సీ.హెచ్.వి.శివ ప్రసాద్ అన్నారు. సంగం మల్లయ్య, సత్తుపల్లి ఎంవీఐ, టీజీవో జిల్లా అధ్యక్షులు, లయన్ వెంకట పుల్లయ్య తల్లిదండ్రులు కీ.శే. సంగం శంభయ్య తిరుపతమ్మ జ్ఞాపకార్థం కల్లూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల బాలురు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల బాలికలకు, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు విడివిడిగా ప్రభుత్వ జూనియర్ కళాశాల మీటింగ్ హాల్ వేదిక మీద మోటివేషన్ క్లాసులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మోటివేషనల్ స్పీకర్‌గా వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ 1 లయన్ సి.హెచ్.వి. శివ ప్రసాద్ విచ్చేసి.. విద్యార్థులు అనుకున్న ఉన్నత మైన లక్ష్యాన్ని చేరాలంటే ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం, నిరంతరం కృషి తప్పకుండా అవసరం అని తెలియజేశారు. కళ్లు, కాళ్లు, చేతులు లేనివాళ్ళు సైతం అత్యున్నత స్థాయికి ఎదిగిన వారు చాలా మంది ఉన్నారని, అలాంటప్పుడు అన్ని అవయవాలు సక్రమంగా ఉన్న మనం ఎందుకు గొప్ప వారిగా ఎదగాలేమంటూ.. ఉదాహరణలతో ఉత్తేజ పరిస్తూ.. విద్యార్థులకు ప్రేరణ కల్గించారు. పరీక్షలంటే.. సాధారణంగా ప్రతి విద్యార్థికి భయం ఉంటుందని, ఆ భయాన్ని పోగొట్టే.. ముఖ్యమైన మెళుకువలు నేర్పించారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులుగా లయన్స్ క్లబ్ ఆఫ్ కల్లూరు లయన్ చలువాది నగేష్, ప్రోగ్రామ్ చైర్ పర్సన్‌గా లయన్ సంగం వెంకట పుల్లయ్య వ్యవహరించారు. వృత్తిరీత్యా బిజీగా ఉంటున్నప్పటికీ.. ఎన్నో సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల.. వెంకట పుల్లయ్యకు వక్తలు అభినందనలు తెలియజేశారు.

ఈ సందర్భంగా వెంకట పుల్లయ్య మాట్లాడుతూ.. తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం తమ కుటుంబ సభ్యుల తరుపున సమాజానికి ఉపయోగపడే ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటామని తెలియజేశారు. వెంకట పుల్లయ్య తాను ప్రకృతి హరిత దీక్ష తీసుకుని 104వ రోజున భాగంగా.. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో 8 వివిధ రకాల మొక్కలను ఉపాధ్యాయులు, లయన్స్ క్లబ్స్ లీడర్స్, విద్యార్థుల సమక్షంలో నాటారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కుతుంబాక శ్రీనివాస రావు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవ రావు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, లయన్స్ లీడర్స్ ఆర్‌సి పితాని సత్యనారాయణ, జె.బి మోహన్, గబ్బెట రాజయ్య, కల్లూరు క్లబ్ ట్రెజరర్ గంగుల నారాయణ రావు, మిట్టపల్లి నరసింహరావు, పాల్గొన్నారు.






# ప్రజా సంపద లూటీ

## అక్రమంగా రవాణాలు జరిపే వాహనాలను వెంటనే సీజ్ చెయ్యాలి

- ప్రజల అవసరాలకు అనుగుణంగా ఇసుక తోలకాలకు అనుమతులు ఇవ్వాలి
- రైతుల పేరు చెప్పి అక్రమంగా రవాణా చేస్తున్న వారిని కట్టినంగా శిక్షించాలి
- అక్రమరవాణా దారులకు కొమ్ముగాస్తున్న అధికారులను సస్పెండ్ చెయ్యాలి
- కొండా చరణ్ పై చర్ల ఎంఆర్వో చేసిన తప్పుడు ఫిర్యాదుని ఖండించండి
- సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా పార్టీ భద్రాద్రి జిల్లా కార్యదర్శి కెచ్చెల రంగారెడ్డి
- ప్రజాసంపథ రక్షణకై చర్ల ప్రజలు పోరాటానికి సిద్ధం కావాలని పిలుపు



**చర్ల, జనవరి09(కెరటం ప్రతినిధి)**

ప్రజా సంపద లూటీ అవుతోందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా ఇసుక తోలకాలకు అనుమతులు ఇవ్వాలని, రైతుల పేరు చెప్పి అక్రమంగా రవాణా చేస్తున్న వారిని కట్టినంగా శిక్షించాలని, అక్రమంగా రవాణాలు జరిపే వాహనాలను వెంటనే సీజ్ చెయ్యాలని, అక్రమరవాణా దారులకు కొమ్ముగాస్తున్న అధికారులను సస్పెండ్ చెయ్యాలని, కొండా చరణ్ పై చర్ల ఎంఆర్వో చేసిన తప్పుడు ఫిర్యాదుని ఖండించాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా పార్టీ భద్రాద్రి జిల్లా కార్యదర్శి కెచ్చెల రంగారెడ్డి డిమాండ్ చేశారు. ప్రజాసంపథ రక్షణకై చర్ల ప్రజలు పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. చర్ల మండలంలోని సుందరయ్య కాలనీ గ్రామంలో సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా పార్టీ చర్ల మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన పార్టీ జిల్లా కార్యదర్శి కేచ్చెల రంగారెడ్డి మాట్లాడుతూ చర్ల మండలంలో ఇసుక మట్టి గ్రావెల్ ప్రజా సంపద లూటీకి గురి అవుతుందని అన్నారు. చర్ల మండల అధికారుల మెతక వైఖరి, పర్యవేక్షణ లోపం వల్లే ప్రజా సంపద దోచుకుంటున్నారని, దీన్ని ప్రజాపంథ పార్టీగా తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు కలెక్టర్ చొరవ తీసుకొని ఈ అక్రమ రవానాలకు అడ్డు కట్ట వెయ్యాలని కోరారు. రైతుల కళ్ళాలకు, ప్రజల అవసరాలకు అవసరం ఐన ఇసుక తోళకాలకు కచ్చితంగా (నిర్దిష్టంగా) ఎంఆర్వో అనుమతులు ఇవ్వాలనీ, రైతుల పేరు చెప్పి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వారిని కట్టినంగా శిక్షించాలనీ, అక్రమంగా మట్టి, ఇసుక, గ్రావెల్ తోవ్వకాలు, రవాణాలు జరిపే వాహనాలను సీజ్ చెయ్యాలనీ, అక్రమ రవాణా దారులకు కొమ్ముగాస్తున్న అధికారులను గుర్తించి సస్పెండ్ చెయ్యాలనీ, కొండా చరణ్ పై చర్ల ఎంఆర్వో చేసిన తప్పుడు ఫిర్యాదుని ఖండించాలని, ప్రజా సంపద రక్షణకై ప్రజలు పోరాటానికి సిద్ధం కావాలన్నారు. చర్ల మండలంలో అక్రమ ఇసుక మట్టి గ్రావెల్ రవాణాను కట్టడి చెయ్యకపోతే జిల్లా వ్యాప్తంగా చర్ల ప్రజా సంపద రక్షణకోసం మండల ప్రజలకు మద్దతుగా పోరాటాలు చెయ్యవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ డివిజన్ నాయకులు సాయన్న పార్టీ మండల కార్యదర్శి కొండా చరణ్ పార్టీ మండల నాయకులు లంకా.వెంకట్, ముసలి సతీష్ , రేగా ఆంద్రయ్యా, కౌశిక్, పాముల సాంబ తదితరులు పాల్గొన్నారు



# ప్రజాస్వామిక పాలన అందించడమే నా లక్ష్యం

- టీపీసీసీ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు
- 21 వార్డులో గడపగడపకు పోట్ల నాగేశ్వరరావు



**కొత్తగూడెం, జనవరి09(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం నియోజకవర్గం గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని 21 వార్డులో ప్రతి గడపకు వెళ్లి వారిని ఆశీర్వదించమని అభ్యర్థిస్తూ వారు చెబుతున్నటువంటి సమస్యలను వింటున్న క్రమంలో కొంతమంది నాయకులు వారిని అనేక రకాలుగా ఇబ్బందుల గురి చేస్తూ వారి నుండి అనేక రకాల వసూళ్లకు పాల్పడుతున్నట్లు చెప్పిన క్రమంలో చందాలు దండాలు లేని ప్రజాస్వామీక పాలన అందించడమే తన లక్ష్యమని టీపీసీసీ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు వారికి భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్, టీపీసీసీ సభ్యులు జేబీ శౌరీ, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ మోతుకూరి ధర్మారావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏనుగుల అర్జునరావు, అల్లాడి నరసింహారావు, 21వ వార్డ్ కొంటూ శ్రీను, కొత్తగూడెం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం రాజశేఖర్, చుంచుపల్లి మండల అధ్యక్షుడు పెగడ బిక్షపతి, పాల్వంచ పట్టణ అధ్యక్షుడు కాపా శ్రీనివాస్ రావు, జిల్లా విద్యార్థి నాయకుడు అజ్మీరా సురేష్ నాయక్,పాల్వంచ పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు హెచ్ మధు,సర్పంచ్ గద్దల రమేష్,బట్టు అరుణ్,గండ్ల సురేష్,దుర్గ,జట్టి శ్రీకాంత్, సాయి, తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలతో మానసికొల్లాసం.. దేహదారుఢ్యం..

### డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల

**పాల్వంచ, జనవరి09(కెరటం ప్రతినిధి)**

క్రీడలతో మానసికోల్లాసం, దేహాదారుడ్యాలు కలుగుతాయని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఇటీవల మృతి చెందిన పాత పాల్వంచకు చెందిన ధర్మరాజుల అనిల్, పొదిల మనికృష్ణల జ్ఞాపకార్థం ఎ.కె అండ్ ఎం.కె కప్ పేరుతో జరిగిన క్రికెట్ క్రీడలల్లో విజయం సాధించిన టీంలకు కొత్వాల బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ క్రీడల వలన పోటీతత్వం పెరుగుతుందన్నారు. అంతర్జాతీయ క్రీడలు క్రికెట్ పోటీలతో వ్యక్తిగత సామర్థ్యం వెలుగులోకి వస్తుందన్నారు. క్రీడల వలన మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. మొదటి బహుమతిగా 2 బ్రదర్స్ 10వేల రూ:లు నగదు, షీల్డ్, రెండవ బహుమతిగా 46 రైడర్స్ (సాయి నగర్)లు 5వేల రూ:లు నగదు, షీల్డ్ గెలుపొందిన వారికి కొత్వాల బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాత పాల్వంచ మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యులు బరపటి వాసుదేవరావు, టీఆర్ఎస్వీ నియోజకవర్గం చైర్మన్ బత్తుల మధు చంద్, వీరాస్వామి, మౌలాలి, పోటీల నిర్వాహకులు, సీకేబీ యూత్ నాయకులు, నిమ్మల పురుషోత్తం, నిమ్మల సాయి, పొదిల రామకృష్ణ, శ్యామ్, డి.వెంకటేశ్వర్లు, బ్రహ్మం, హరి, సందీప్, మోహన్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.




## పలు సమస్యలపై కలెక్టర్‌కు బండారి వినతి

**కొత్తగూడెం, జనవరి09(కెరటం ప్రతినిధి)**

గ్రీవెన్స్ డేలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్‌కి వివిధ సమస్యలపై కొత్తగూడెం మున్సిపల్ 35వ వార్డు కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ స్థలంలో 35వార్డ్ లో దురాక్రమం చేసిన స్థలంలో ప్రభుత్వ బోర్డు రక్షణ వలయం ఏర్పాటు చేయాలని, వార్డ్ లోని మెయిన్ డ్రైన్ పనులలో నిబంధనలకు విరుద్ధంగా డ్రైన్ నిర్మాణ పనులు వ్యాపారస్తులకు అనుకూలంగా జరుగుతున్న పనులు నిలిపివేయాలని పారదర్శంగా పనులు నిర్మాణం చేపట్టాలని కోరారు. వివిధ సమస్యలపై స్పందించిన జిల్లా కలెక్టర్ గారు సంబంధించిన అధికారులకు ఆదేశించారు.



## జెడ్పి సీఈవోను కలిసిన సర్పంచ్ గద్దల రమేష్

**కొత్తగూడెం, జనవరి09(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం జెడ్పీ సీఈవో విద్యాలతను పాల్వంచ మండలం దంతేలబోరా ఎస్సీ కాలనీ గ్రామపంచాయతీ సర్పంచ్ గద్దల రమేష్ సోమవారం మర్యాదపూర్వకంగా కలుసుకొని నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని నూతన గ్రామ పంచాయతీ భవనం లేక గ్రామ కార్యకలాపాలను చెట్టుకిందని నిర్వహించడం జరుగుతుందని, గ్రామంలో సిసి రోడ్ సౌకర్యం లేక ప్రజలు వానాకాలంలో ఇబ్బందులకు గురవుతున్నారని, రైతులు పంట పొలాలకు వెళ్లడానికి మెట్టల్ రోడ్డు సౌకర్యం లేక పంట పొలాలకు వెళ్లాలంటే రైతులందరూ ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే మా గ్రామ సమస్యలకు పరిష్కారం చూపి నిధులను కేటాయించాలని కోరినారు.